Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption


హైదరాబాద్
15-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 32

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఎన్టీఆర్ యుగపురుషుడు

- భారతరత్న ఇచ్చే వరకు పోరాటం చేస్తాం
- ప్రజల కోసం శేషజీవితాన్ని అంకితం చేశారు
- పాలనలో ఎన్నో మార్పులు తెచ్చారు
- ఆయన స్ఫూర్తితో స్వర్ణాంధ్ర విజన్
- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభలో చంద్రబాబు

విజయవాడ: 'సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని ఏలిన నిజమైన యుగపురుషుడు ఎన్టీఆర్. ఆయనకు భారతరత్న ఇచ్చి తీరాల్సిందే. అప్పటి వరకు పోరాటం సాగిస్తాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటిస్తే ఆ గౌరవం తెలుగుజాతికే కాదు, దేశానికి దక్కుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం రాత్రి కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ప్రైవేటు రిసార్ట్స్‌లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభ నిర్వహించారు.



2లో



## రాజ్యాంగాన్ని రక్షిస్తామని బీజేపీ చెప్పడమా?

- ఆ స్థానంలో మనుస్మృతి.. ఇదే సావర్కర్ ఉద్దేశం
- అందులో భారతీయతే లేదన్నది సంఘ్ భావన
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

2లో



2లో

## తెలుగు భాష అంతరిస్తే జాతి అంతరించినట్లే!

- విశ్రాంత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ
- జానమద్ది శతజయంతిలో స్మారకోపన్యాసం
- జీఓ 585ను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

# బడి.. పెట్టుబడి

## బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలు!

- విద్యాశాఖను నేనే చూస్తున్నా.. గాడిన పెడతా
- రూ.21 వేల కోట్లు ఇచ్చాం.. మరింత పెంచుతాం
- విద్యార్థుల మృతిపై ఆత్మ పరిశీలన అవసరం
- పిల్లలతోనే భోజనశాల నిర్వహణ కమిటీలు
- చరిత్రలో లేనంతగా డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు
- చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో
- ఉమ్మడి ఆహార ప్రణాళిక ప్రారంభంలో సీఎం రేవంత్





రంగారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలను బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న ఖర్చును భవిష్యత్తు తరాల నిర్మాణానికి పెడుతున్న పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి తెలంగాణను బలోపేతం చేస్తుందని, అభివృద్ధి వైపు నడిపిస్తుందని, రాష్ట్ర ప్రతిష్ఠను నిలబెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్‌ను (ఉమ్మడి ఆహార ప్రణాళిక) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని, భవిష్యత్‌లో

2లో



## 13 గంటలు జైల్లో!

- శనివారం ఉదయం 6:30 గంటలకు విడుదలైన నటుడు అల్లు అర్జున్
- జైల్లో చాయ్, బిస్కెట్లు, ఎగ్‌ఫ్రైడ్ రైస్
- రేవతి కుటుంబానికి త్వరలో పరామర్శ

సైదాబాద్, : సినీనటుడు, పుష్ప చిత్రం కథానాయకుడు అల్లు అర్జున్ 13 గంటలు చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. అరెస్టయిన రోజు రాత్రి జైలు క్యాంటీన్‌లో వండిన ఎగ్‌ఫ్రైడ్ రైస్ తిన్నారు. రాత్రిపూట చలితో ఇబ్బందిపడ్డారు. చాలాసేపు మెలకువగానే ఉన్న ఆయన, అర్ధరాత్రి తర్వాత నిద్రపోయారు. ఎక్స్‌రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన

2లో



2లో

## కుటుంబ పాలనలో రాజ్యాంగ దుర్వినియోగం

- నెహ్రూ నుంచి నాలుగో తరం వరకూ అదే తీరు
- ఎమర్జెన్సీతో ఇందిర హక్కులనూ ఉల్లంఘించారు
- కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం రక్తం రుచి మరిగింది
- బీజేపీ తెచ్చిన సవరణలన్నీ మంచి కోసమే
- రాజ్యాంగంపై లోక్‌సభ చర్చలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, డిసెంబరు 14: దేశాన్ని 55 ఏళ్లు పాలించిన నెహ్రూ–గాంధీ కుటుంబమే రాజ్యాంగాన్ని అత్యధికంగా దుర్వినియోగం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తొలి ప్రధాని నెహ్రూ

## ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ కేటీఆర్‌కు నోటీసులు?

- ఒకదాని తర్వాత మరోదానికి ప్రణాళిక!
- ఫార్ములా–ఈపై వచ్చే వారమే కేసు?
- అల్లు అర్జున్ అరెస్టు అందరికీఓ ఝలక్



2లో

హైదరాబాద్,: కేటీఆర్ పేరు వినవస్తున్న అన్ని కేసుల్లోనూ త్వరలో ఆయనపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫార్ములా–ఈ రేసు కేసులో కేటీఆర్‌పై ముందుకు కదలడానికి ఏసీబీకి గవర్నర్ నుంచి ఆమోదం లభించడంతో ఆయన పాత్ర ఉందని చెబుతున్న ఇతర కేసుల్లోనూ పోలీసులు తదుపరి చర్యలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్



# తెలుగు భాష అంతరిస్తే జాతి అంతరించినట్లే!

కడప :తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉందని, ఇదే జరిగితే తెలుగు జాతి అంతరించిపోయినట్లేనని భారత సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో శనివారం బ్రౌన్ గ్రంథాలయంలో.. డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి స్మారకోపన్యాస కార్యక్రమాన్ని జానమద్ది కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 'తెలుగు భాష వైభవం' అనే అంశంపై జస్టిస్ ఎన్వీ రమణ ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల విభజనతో తెలుగు అతి త్వరగా మరుగునపడే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి కోసం తెలుగును పూర్తిగా వదిలిపెట్టి ఇంగ్లీష్ కు అలవాటుపడుతున్నారన్నారు. తాను ఎన్నో దేశాల్లో చూశానని, అక్కడ ఇప్పటికీ వారి మాతృభాషలోనే బోధన జరుగుతోందని చెప్పారు. మాతృభాషలో ఉన్న అంశాలను నేర్చుకుంటే ఇతర భాషలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను ఏడో తరగతికి వచ్చేంత వరకు ఇంగ్లీష్ నేర్చుకోలేదన్నారు. కానీ భారత అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశానని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి మోదీ, భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులాంటి వ్యక్తులు మాతృభాషలోనే చదివారని వివరించారు. పాఠశాలలో ఇంగ్లీష్ మాత్రమే బోధించాలని ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబరు 585ను రద్దు చేయాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఇదే అంశంపై సుప్రీంకోర్టులో ఉన్న స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లను తాను కోరానని వివరించారు. పాత విద్యా విధానాన్ని కొనసాగించాలని సూచించినట్లు తెలిపారు. తెలుగు భాష అభివృద్ధి కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తెలుగు అకాడమీ స్థాపించారని, దానిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇతర దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు మన సంప్రదాయాలను తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారని, ఇక్కడ కనీసం మనం ఇంట్లోనైనా పిల్లలతో తెలుగు మాట్లాడాలని కోరారు. తెలుగు భాషపై ఒక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులు జస్టిస్ ఎన్వీ రమణ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, జేసీ అదితిసింగ్, పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షిస్తామని బీజేపీ చెప్పడమా?

న్యూఢిల్లీ, :రాజ్యాంగాన్ని రక్షిస్తామని బీజేపీ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. లోక్‌సభలో శనివారం రాజ్యాంగంపై చర్చలో భాగంగా రాహుల్ మాట్లాడారు. రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని తన రచనల్లో ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త సావర్కర్ స్పష్టంగా చెప్పారన్నారు. ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు మనుస్మృతే ఆధారమని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని సావర్కర్ ఆకాక్షించారని రాహుల్ వెల్లడించారు. "మీరు రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి పార్లమెంట్‌లో మాట్లాడడం అంటే మీరు మీ నాయకుడు సావర్కర్‌ను అవహేళన చేస్తున్నట్టే" అని రాహుల్ బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాగా, భారత్‌లో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని చెబుతూ.. ద్రోణాచార్యుడికి ఏకలవ్యుడు తన బొటనవేలిని గురుదక్షిణగా ఇచ్చిన అంశాన్ని రాహుల్ ప్రస్తావించారు. అదానీకి ధారావి ప్రాజెక్టు అప్పగించినప్పుడే అక్కడి చిన్న, మధ్య తరహా వ్యాపారుల బొటనవేళ్లను మోదీ కోసేసినట్టయిందని చెప్పారు. అగ్నివీర్ ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని వ్యాఖ్యానించారు. మద్దతు ధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. కాగా, మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సెటైర్ వేశారు. ప్రధాని ప్రసంగం పాఠశాలలో వరుసగా రెండు గణితం క్లాసులు విన్నట్లుందన్నారు. ప్రధాని 110 నిమిషాల ప్రసంగం బోర్ కొట్టించిందని, కొత్తదనమేమీ లేకుండా సాగిందన్నారు.

### ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ

# కేటీఆర్‌కు నోటీసులు?

(మొదటిపేజీ తరువాయి)



ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్‌లో లేదు. కానీ, అరెస్టయిన పోలీసు అధికారి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ఎప్పుడైనా కేటీఆర్ తదితరుల పేర్లు జత చేసే అవకాశం రాష్ట్ర పోలీసులకు ఉంది. అలాగే, లగచర్ల కేసులోనూ ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ స్థానిక నేత సురేష్ వాంగ్మూలాలు, ఫోన్ కాల్స్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో కేటీఆర్ పేరును నిందితుల జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధుల అవినీతికి సంబంధించిన కేసుల్లో మాత్రమే గవర్నర్ అనుమతి అవసరం. క్రిమినల్ కేసుల్లో గవర్నర్ ముందస్తు అనుమతి పోలీసు శాఖకు అవసరం లేదు. అయినప్పటికీ ఫార్ములా ఈ కేసును ముందుంచి మిగతా కేసుల్లోనూ కేటీఆర్‌ను విచారించే అవకాశాలు కన్పిస్తున్నాయి. సోమవారం తర్వాత ఫార్ములా–ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని, ఆ తర్వాత కేటీఆర్‌కు నోటీసులు ఇస్తారని సమాచారం. ఈ కేసులో కేటీఆర్ మీద తదుపరి చర్యలు తీసుకున్న తర్వాత మిగతా కేసుల్లో నోటీసుల పరంపర మొదలవుతుందని అంటున్నారు. పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించిన తర్వాతే నిందితుల్లో కేటీఆర్‌ను చేర్చే విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

# బడి.. పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా నిధులు పెంచుతామన్నారు. విద్యాశాఖను గాడిలో పెట్టేందుకు ఆ శాఖను తానే స్వయంగా చూస్తున్నానని తెలిపారు. 'రానున్న రోజుల్లో నేను ఎక్కడికెళ్లినా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సందర్శిస్తా. పిల్లలతో మాట్లాడుతా. భోజనాన్ని పరిశీలిస్తా. ఎవరైనా తప్పిదాలకు పాల్పడితే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. గురుకులాల విద్యార్థులు అనాథలు కాదు.. వాళ్లు రాష్ట్ర సంపద. వారికి నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వారు తినే ఆహారాన్ని వాళ్లే పర్యవేక్షించే వీలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 1971లో ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొట్టమొదటిసారి రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకున్న వాళ్లు ఎంతోమంది గొప్పగా రాణించారని.. ఐఏఎస్, ఐపీఎసలుగా ఎంపికయ్యారని.. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్ రెడ్డి ఐపీఎస్.. రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులే అని చెప్పారు. విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచుతున్నామని.. దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదని రేవంత్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 11 వేల ప్రైవేటు స్కూళ్లలో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో చదువు చెప్పే వారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హతలున్నాయా అని ప్రశ్నించారు. బహుముఖ ప్రజ్ఞాశాలులుగా విద్యార్థులను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం? ఈ దిశగా మనం ఎందుకు ఆలోచించొద్దు? ఇది మన బాధ్యత కాదా? అని ప్రశ్నించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని.. వారిలో ఉన్న బహుముఖ ప్రజ్ఞను గుర్తించాలని సూచించారు. 'ఆర్థిక ఇబ్బందుల వల్ల తల్లితండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారు. మనల్ని నమ్మి వారి పిల్లలను ఇక్కడకు పంపిస్తున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఫుడ్ పాయిజన్ జరిగి ఈ మధ్య ఒక బాలిక మరణించింది. ఆ బాలిక తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారు? శ్రీమంతుడైనా, పేదవాడైనా కన్నబిడ్డలను ఒకే విధంగా ప్రేమిస్తారు. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్ఠలను పెంచేదా? తగ్గించేదా? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని సీఎం రేవంత్ అధికారులకు, ఉపాధ్యాయులకు హితవు పలికారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని సీఎం పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహేశ్వరంలో 60 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కిల్ డెవలెపమెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. ఇంజనీరింగ్ కోర్సు నాలుగేళ్లు కాగా రెండేళ్లు థియరీ, రెండేళ్లు శిక్షణ ఉండేలా సిలబ్‌సను మార్చటంపై ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామన్నారు.



# 13 గంటలు జైల్లో!

(మొదటి పేజీ తరువాయి)

తొక్కిసలాట, మహిళ మృతి కేసులో శుక్రవారం అరెస్టయి రిమాండ్ ఖైదీగా సాయంత్రం 5:30 గంటలకు చంచల్‌గూడ జైలుకు వెళ్లారు. శనివారం ఉదయం 6:30 గంటలకు మధ్యంతర బెయిల్ మీద జైలు నుంచి విడుదలయ్యారు. అల్లు అర్జున్ అరెస్టయిన గంటలోనే హై కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. బెయిల్ పత్రాలు సమయానికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో విడుదల జాప్యమైంది. జైల్లో అల్లు అర్జున్‌ను అధికారులు అండర్ ట్రైయల్ ఖైదీ నంబర్ 7697 కేటాయించి మంజీరా బ్యారక్‌లో గట్టి బందోబస్తు మధ్య ఉంచారు. జైలు అధికారులు అల్లు అర్జున్‌కు తొలుత చాయ్, బిస్కెట్లు ఇచ్చారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిందన్న సమాచారం మేరకు అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. న్యాయస్థానం ఆదేశాల మేరకు స్పెషల్ కేటగిరి సదుపాయాలు కల్పించాల్సి ఉండటంతో ఆయనకు ఒక బెడ్, కుర్చీ ఏర్పాటు చేశారు. రాత్రి ఎగ్‌ఫ్రైడ్ రైస్ తిన్నారు. వాస్తవానికి డిన్నర్ చేయడానికి ఆయన ఇష్టపడలేదు. ఏదైనా తినాలి కదా? బయట నుంచైనా భోజనం తెప్పించుకుంటారా? అని జైలు అధికారులు ఆయన్ను అడిగినట్లు తెలిసింది. దీనికి అల్లు అర్జున్.. ఇక్కడే ఏదైనా దొరుకుతుందా? అని అడగడంతో క్యాంటీన్‌లో ఎగ్ ఫ్రైడ్‌రైస్ చేయిస్తామని అధికారులు చెప్పారు. రాత్రిపూట చలి ఎక్కువగా ఉండటంతో అధికారులు అల్లు అర్జున్‌కు కొత్త రగ్గు, దుప్పట్లను అందజేశారు. అర్ధరాత్రి చాలాసేపటి వరకు మెలకువగా ఉన్న అల్లు అర్జున్ ఆ తర్వాత తనకు కేటాయించిన బెడ్‌పై నిద్రపోయారు. తెల్లవారుజామున 5.30 గంటలకు ఆయ న్ను జైలు సిబ్బంది నిద్రలేపి విడుదలకు సిద్ధం చేసినట్లు తెలిసింది. విడుదల సమయంలో ఆయన తండ్రి అల్లు అరవింద్, మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి జైలు వద్దకు చేరుకున్నారు. ఉదయం 6.30 గంటలకు అల్లు అర్జున్ జైలు బయకొచ్చారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఆయనతో సెల్ఫీ తీసుకునేందుకు పోటీ పడ్డారు. సెక్యూరిటీ కారణంగా పోలీసుల ఆదేశాలతో అల్లు అర్జున్‌ను జైలు వెనుక మార్గం నుంచి పంపించారు. అక్కడి నుంచి తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి ఆయన వెళ్లిపోయారు. ఇదే కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇద్దరు.. థియేటర్ పార్టనర్స్ అగమాటి పెద్ద రామారెడ్డి, ఆగమాటి చిన్న రామారెడ్డికి బెయిల్ మంజూరైంది.

**చట్టాన్ని గౌరవిస్తాను: అల్లు అర్జున్**

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తన ప్రమేయం లేదని, 20 ఏళ్ల నుంచి ప్రేక్షకులతో కలిసి ఆ థియేటర్‌లో సినిమా చూస్తున్నానని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. థియేటర్‌లో మహిళ మృతిచెందడం ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని, అది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తాను అండగా ఉంటానని, త్వరలోనే ఆ కుటుంబసభ్యులను పరామర్శిస్తానని చెప్పారు. తాను బాగానే ఉన్నానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన అభిమానులు, సినీ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక మహిళ మృతి ఘటనలో తన కుమారుడికి సంబంధం లేదని, ఆ ఘటన దురదృష్టకరం అని అల్లు అరవింద్ అన్నారు. బన్నీని జైలు నుంచి బయటకు తీసుకొచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, మీడియాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు.

## కుటుంబ పాలనలో రాజ్యాంగ దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన బాటలోనే తనయ ఇందిరాగాంధీ నడిచిందని వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా లోక్‌సభలో చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సుదీర్ఘంగా రెండు గంటలు మాట్లాడారు. అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగకర్తలు అద్భుత రాజ్యాంగాన్ని రచించారని, దాన్ని నెహ్రూ–గాంధీ కుటుంబం ఇష్టం వచ్చినట్లు మార్చేసిందని వ్యాఖ్యానించారు. 1951లో తొలి సవరణతో నెహ్రూ రాజ్యాంగ దుర్వినియోగానికి తెర తీశారని చెప్పారు. రాజ్యాంగం అడ్డొస్తే మార్చేద్దామని స్వయంగా నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారని ప్రస్తావించారు. 1975లో ప్రజల రాజ్యాంగ హక్కులన్నీ ఉల్లంఘిస్తూ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు రాజ్యాం?గానికి కేవలం 25 ఏళ్లు మాత్రమేనన్నారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా మార్చే సంప్రదాయానికి తొలి ప్రధానిగా నెహ్రూయే తెర తీశారన్నారు. తండ్రి అడుగు జాడల్లో ఇందిరాగాంధీ సుప్రీంకోర్టు తీర్పులను కూడా తోసిరాజని 1971లో రాజ్యాంగాన్ని అడ్డగోలుగా మార్చేశారని చెప్పారు. ఇందిర న్యాయ వ్యవస్థను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకొనే ప్రయత్నాల్లో భాగంగా వాటి రెక్కలు కత్తిరిస్తూ రాజ్యాంగ సవరణలు చేశారన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యాక ఆ కుటుంబం తీరులో మార్పేమీ లేదని చెప్పారు. షాబానో కేసులో మహిళల హక్కులను గౌరవిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఓటుబ్యాంకును కాపాడుకొనే ప్రయత్నాల్లో భాగంగా రాజీవ్‌గాంధీ సంబంధిత చట్టాల సవరణ ద్వారా నిర్వీర్యం చేశారన్నారు. రాజ్యాంగం రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ కుటుంబం నుంచి నాలుగో తరం కూడా రాజ్యాంగం మీదదాడిని కొనసాగిస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. ఆ కుటుంబ పాలనలో 75 సార్లు రాజ్యాంగాన్ని సవరించారన్నారు. ఆ పార్టీ రాజ్యాంగం ప్రకారం భారతదేశ తొలి ప్రధాని పటేల్ కావాలని అన్నారు. కాంగ్రెస్ కమిటీలు ప్రధానిగా వల్లభాయ్ పేరును ప్రతిపాదించినా, నెహ్రూ పేరును ఒక్క పీసీసీ ప్రతిపాదించకపోయినా ఆయన్నే ప్రధానిని చేశారని గుర్తు చేశారు. వెనుకబడిన కులాల నుంచి సీతారాం కేసరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఆయన్ను బాత్రూంలో బంధించి, పార్టీని కుటుంబం లాగేసుకుందని ఆరోపించారు. 1998లో వాజ్‌పేయి ఎంపీలను కొనుక్కొని ప్రభుత్వాన్ని బతికించుకొనే అవకాశం ఉన్నా రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడి అధికారాన్ని వదులుకున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పాలనలో ఎంపీలను కొనడానికి ఉపయోగించిన కరెన్సీ కట్టలను పార్లమెంటులో ప్రదర్శించిన విషయాన్ని ప్రస్తావించారు.

# ఎన్టీఆర్ యుగపురుషుడు

(మొదటిపేజీ తరువాయి)

తొలుత ఎన్టీఆర్‌పై రూపొందించిన 'తారకరామం' పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యుగపురుషులను సమాజం ఎప్పటికీ మరవదన్నారు. దీనికి ఎన్టీఆర్ నిదర్శనమన్నారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారంటే ఎన్టీఆర్ గుర్తుకొస్తారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తెలుగువారి ఆత్మగౌరవం, అచ్చ తెలుగుదనంగా మారారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో సీఎం కావడం ఒక చరిత్ర. 1945లో మద్రాసుకు రైలు ఎక్కాక ఆయన జైత్రయాత్ర ఆగలేదు. సినీ పరిశ్రమలో ముందుగా జీతానికి ఉద్యోగంలో చేరి తర్వాత వెండితెరను ఏలారు. ప్రస్తుతం మూడేళ్లకు ఒక చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఆయన ఏడాదికి పది చిత్రాల్లో నటించేవారు. ఎన్టీఆర్ వైవిధ్యమైన పాత్రలను పోషించారు. రాముడు–రావణుడు, కృష్ణుడు–దుర్యోధనుడు ఇలా వైరుధ్య పాత్రలను పోషించినప్పుడు వాటికి ఎలా న్యాయం చేస్తారని పలుమార్లు నేను ప్రశ్నించాను. ఒక్కొక్కరిలో ఒక్కో గుణం ఉంటుందని, దాన్నే తాను చూపిస్తున్నానని ఎన్టీఆర్ చెప్పారు. సినిమాల్లో అనేక ప్రయోగాలు చేశారు. సినీరంగంలో 24 ఫ్రేమ్‌లను తెలియజేశారు. శ్రీకృష్ణుడు, వేంకటేశ్వరస్వామి పాత్రలను పోషించాల్సి వచ్చినప్పుడు మాంసాహారం తీసుకునేవారు కాదు. నేలపైనే నిద్రించేవారు. తనను ఆదరించిన ప్రేక్షకుల కోసం ఆయన శేషజీవితాన్ని అంకితం చేశారు. తొమ్మిది నెలల పాటు చైతన్యరథంపై రాష్ట్రమంతా పర్యటించారు. చివరికి పిల్లల పెళ్లిళ్లకు కూడా వెళ్లకుండా ప్రజల మ?ధ్య ఉన్నారు. ఆయన సీఎంగా పాలనకు కొత్త అర్థాన్ని ఇచ్చారు. రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఢిల్లీని గజగజలాడించి నేషనల్ ఫ్రంట్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న నినాదాన్ని తీసుకొచ్చారు. క్యాపిటలిజం, కమ్యూనిజం.. మీది ఏ ఇజం అన్న విలేకరుల ప్రశ్నకు మరో ఆలోచన లేకుండా హ్యూమనిజం అని సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 రూపొందించాం. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడానికి ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది' అని చంద్రబాబు అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ఎన్టీఆర్ కారణజన్ముడని, వజ్రసంకల్పం కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. గొప్పవాళ్ల చరిత్రను నిక్షిప్తం చేసుకుని నవతరానికి తెలియజేసినప్పుడు ఆ పరంపర కొనసాగుతుందన్నారు. తారకరామం, ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాలను చాలా బాగా రూపొందించారన్నారు. 'ఎన్టీఆర్‌లో క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేయడం వంటి గుణాలు నాకు బాగా నచ్చాయి. ఈ మూడు లక్షణాలు ఉన్నప్పుడు జీవితంలో ఎవరైనా పైకి వస్తారు. ఈ మూడు లక్షణాలు ఉంటే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి. ఎన్టీఆర్ విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఆయన చిత్రాల్లోని డైలాగులు, పాటల్లో ఒక సందేశం ఉంటుంది. దాన్ని లోతుగా అర్థం చేసుకోవాలి. నటుడు, దర్శకుడు, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్‌గా వ్యవహరించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-12-2024


# విద్యార్థిని విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలాగా తీర్చిదిద్దాలి

## విద్యార్థుల శారీరక దృఢత్వానికి మానసిక దృఢత్వానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చౌటుప్పల్, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ లోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండ్ ఎస్. శుభం ప్రకాష్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురుకుల పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన విద్యార్థినులు సిబ్బంది అనంతరం విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి హాస్టల్లో భోజనం చేశారు. అనంతరంరాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూమెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్ దానిని మా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి.ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరం మన పిల్లల్ని మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్లో ఉండే పిల్లల్ని సిబ్బంది అలాగే చూసుకోవాలిప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి ప్రభుత్వం విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది.ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి దేశానికి పేరు తేవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈవో సత్యనారాయణ,ఎంఈవో గురువరావు, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్లు బాబా షరీఫ్, బోడిగే అరుణ బాలకృష్ణ, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ కాటమరాజు, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, పాఠశాల ప్రిన్సిపాల్ సరోజమ్మ, మొగుదాల రమేష్, చింతల సాయిలు,రాచకొండ భార్గవ్ తదితర నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అడ్లూరి అభిమాని దుప్పట్ల పంపిణీ

క్రైమ్ మిర్రర్, పెగడపల్లి: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో శనివారం నిరుపేద వృద్ధులకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరగొండ సత్యనారాయణ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రమేష్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, కుంటాల బాబు, చేని నాగరాజు, దాసరి రాములు, అగ్గిమల్ల మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వేణు ను పరామర్శించిన -టిజెయూ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 14 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నల్ల-వేణు తండ్రి నల్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం వేణు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ వేణు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , భువనగిరి మండల అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# వేములపల్లి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న యువకుడి మృతదేహం లభ్యం

### పొనుగోడు చెరువులో గుర్తించిన బంధువులు

### పోస్ట్ మార్టం అనంతరం బంధువులకు అప్పగింత

### మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** నల్గొండ జిల్లా, వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న యువకుడి మృతదేహం శనివారం లభ్యమైనట్లు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం బుల్లికుంట తండకు చెందిన లావూరి శివ(24) ఈ నెల 12వ తారీకున మధ్యాహ్నం 12 గంటల సమయంలో వేములపల్లి మండల పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసింది.. అయితే అతని మృతదేహం కోసం పోలీసులు, బంధువులు వెతకగా శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని చిన్న చెరువులో శివ మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ దావకానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించినా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు..



## జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనలో ద్వితీయ బహుమతి అందుకున్న- చిలుకూరి ప్రద్యుమ్న జిల్లా



**చౌటుప్పల్, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా లో నిర్వహించిన జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనలో చౌటుప్పల్ గురుకుల పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని చిలుకూరి ప్రద్యుమ్న జిల్లా ద్వితీయ బహుమతిని అందుకున్నారు. శనివారం పాఠశాలలో డైట్ చార్జీల పెంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఆఫీసర్ శుభం నార్గల్ , చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,డీఈఓ సత్యనారాయణ, మాజి జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపల్ సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాలాధారులకు ఏండి అన్వర్ అన్నదానం

మునుగోడు క్రైమ్ మిర్రర్ : శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో మునుగోడు మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మాలాధారులకు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ ఆధ్వర్యములో భిక్ష ఏర్పాటు చేశారు..అయ్యప్ప మాలాధారులు, ముస్లిం పెద్దలు, పాల్గొన్నారు.






# సర్వేలు గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

### పిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలి..

### ఇబ్బందులు ఎదురైతే ఉపాధ్యాయులదే బాధ్యత..

### యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత్ రావు



**సంస్థాన్ నారాయణపుర్, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలను యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలోని తరగతి గదులు, వంటగదులను బాత్రూమ్ లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల ప్రోగ్రాం ని ప్రారంభించారు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని అన్నారు,మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన ఎలా ఉంది అని తెలుసుకొని విద్యార్థులచే కలిసి భోజనం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల ఎమ్మార్వో కృష్ణ,ఎంపీడీవో నరసింహ, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## గొంతు కోసి వ్యక్తి దారుణ హత్య

**చిట్యాల క్రైమ్ మిర్రర్** చిట్యాల పట్టణం కేంద్రంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో మృతి చెంది ఉన్న వ్యక్తి ని పోలీసులు ఉదయం గుర్తించారు గొంతు కోసి చంపినట్టుగా నిర్ధారించారు ఉద్యోగ గుర్తింపు కార్డు ఆధారంగా శ్రీనివాస్ వరప్రసాద్ గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్టు తెలిపారు . వివరాల్లోకి వెళితే మృతుడు శ్రీనివాస్ వరప్రసాద్ వయసు (60 సంవత్సరాలు) వృత్తి జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ రూరల్ డిపార్ట్మెంట్ జగిత్యాల కాంటాక్ట్ ఉద్యోగి గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు 13.12.2024 రోజున ఉదయం 9 గంటలకు కేతపల్లిలోని తన పొలానికి సంబంధించిన కౌలు డబ్బులు తీసుకొస్తానని ఇంటి వద్ద నుంచి వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడి భార్య రుక్మిణి ఫిర్యాదు మేరకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ధర్మ తెలిపారు




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-12-2024


# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

## అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు గురుస్వాముల ఆజ్ఞను తూచా తప్పకుండా పాటించాలి

**చౌటుప్పల్, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను దాచేపల్లి రాజు - అనిత రోహిత్, ఆకాష్దాచేపల్లి విజయ్ - కావేరి ఆదిత్య, ఉద్వితకుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు కేరళలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శ్రీధర్మశాస్త్రగా వెలసి ఈ కలియుగంలో ప్రతి ఒక్కరి కోరికలు తీరుస్తూన్నారు. స్వామివారి మాల వేసుకున్న భక్తులైన మీకు అన్నప్రసాద వితరణ చేయడం మా అదృష్టం మాల వేసుకున్న ప్రతి అయ్యప్ప భక్తుడు గురుస్వామిల ఆజ్ఞలు తూచా తప్పకుండా పాటిస్తూ మీరు కూడా గురు స్థానంలోకి వెల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురుస్వాములు తుర్పటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాముగౌడ్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, కుంటల శశికాంత్, ఉస్కగుల నాగరాజుగౌడ్, బొరేం దయాకర్ రెడ్డి, తిరందాసు జగన్నాథం, పల్సం రాజేష్ గౌడ్, పాశం కృష్ణ, పాలమకుల అశోక్, కేతరాజు మహేష్, దోర్నాల పాండు, కదారి నరసింహ, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



చింతల సాయిలు
ప్రధాన కార్యదర్శి
సత్య దేవా సహిత అయ్యప్ప
దేవాలయ కమిటీ చౌటుప్పల్
9848516444

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు MLC, ఖమ్మం జిల్లా BRS పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ గారు వారి సిఫార్సుతో మంజూరైన ( 24,16,500 రూపాయల) 88 సీఎం సహాయ నిధి చెక్కులను నిరుపేదలైన వివిధ లబ్ధిదారులకు అందజేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ MLA సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మరియు ఇతర ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యాల పాలైన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా కొంతైనా ఆర్థిక వెసులుబాటు కలిగించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నాడు లక్షలాది రూపాయల చెక్కులను విడుదల చేశారు.. గత ప్రభుత్వం విడుదల చేసిన సీఎం సహాయ నిధి చెక్కులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించడం లేదు.. సీఎం సహాయ నిధి చెక్కుల నిధులు పెంచాలని శాసనమండలి సభ్యుడిగా పోరాటం చేస్తా అని తెలిపారు. అనారోగ్యాల పాలై ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు కొంతైనా సహాయంగా మారుతుందని సీఎం సహాయ నిధికి అర్జీ చేసుకున్న నిరుపేదలకు రేవంత్ రెడ్డి సర్కారు మొండి చేయి చూపిస్తుంది.. ఎంత ఖర్చు చేసిన కేవలం 60 వేలకు మించి సీఎం సహాయ నీది చెక్కులను ఈ ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. గతంలో పెద్ద మనసుతో కేసీఆర్ గారు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కుల ద్వారా తెలంగాణలోని వేలాది నిరుపేదలకు అండగా నిలిచారు. గత ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు 5 లక్షల రూపాయల చెక్కును కూడా అందించా..నేడు 3 లక్షల పైచిలుకు వైద్య ఖర్చులైన 60 వేల రూపాయలు లోపే సీఎం సహా నీది చెక్కులు వస్తున్నాయి.. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలవల్ల అనారోగ్యాల పాలై వైద్య సేవలు పొందిన నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వేదికగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసేందుకు తన కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.సీఎం సహా నీది చెక్కులను విధిగా అందించే ప్రయత్నం చేస్తున్న %మీాజ%, ఖమ్మం జిల్లా %దీ=ా% పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధిగా %మీాజ% తాతా మధుసూదన్ గారు నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లడంలో ప్రభుత్వం ఆజాగ్రత్త వహిస్తున్న విషయాల్లో యంత్రాంగాన్ని ప్రశ్నించడంలో తన ప్రత్యేక పాత్రను పోషిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు ప్రశంసించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిరుపేదలకు ఎంతో ఉపయోగంగా సీఎం సహాయ నిధి చెక్కులను విధిగా అందించ ప్రయత్నాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. పేదలు ఎంతో కష్టాల్లో ఉండి వైద్య సేవల కోసం అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ.. వారికి ఎంతో కొంత మేలుగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయంపై మరింత పెద్ద మనసు చేసుకొని కొంతమేరకు పర్సంటేజ్ పెంచాల్సిన అవసరం ఉందని, గత ప్రభుత్వ హయంలో అర్హులకు లక్షలాది రూపాయలు కూడా అందించామని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల సహాయం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో సహాయ సహకారాలు అందిస్తున్న %మీాజ% తాతా మధుసూదన్ గారికి, వారి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, ముత్యాల వెంకట అప్పారావు, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు బలుసు మురళీకృష్ణ, నాయకులు దేరంగుల బ్రహ్మం, బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, చామకూరి రాజు, సద్దాం షేక్, కోడిరెక్క ఉమాశంకర్, మద్దెల విజయ్, మంకెన రమేష్, అక్కినపల్లి వెంకన్న, పేరం వెంకటేశ్వర్లు, కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# బిగ్ బాస్ నబీల్ అఫ్రీద్ కు మద్దతు తెలపండి

### -బిగ్ బాస్ నబీల్ కు ఓటు వేసి గెలిపించాలని పిలుపు

### -బిగ్ బాస్ నబీల్ కు ఖమ్మం కళాకారులు మద్దతు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** బిగ్ బాస్ నబీల్ అఫ్రీద్ కు మద్దతు తెలపాలని బిగ్ బాస్ నబీల్ కు ఓటు వేసి గెలిపించాలని ఖమ్మం కళాకారులు మద్దతు తెలిపారు. ఖమ్మం షాదిఖానా లో బిగ్ బాస్ సీజన్ 8 లో ఉన్న నబిల్ అఫ్రిది గెలుపును ఆకాంక్షిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. నబిల్ అఫ్రిది నిర్వహణలో వస్తున్న వరంగల్ డైరీస్ ఛానల్ నందు నటించిన ఖమ్మం కళాకారులు షేక్ జానీ షేక్ లాల్ జాన్ పాషా షేక్ సమీర్ శారద విజయ మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ మంచి కళాకారుడు ఎంతో మందికి కళాకారులుగా అవకాశాలు కల్పించిన నబిల్ బిగ్ బాస్ సీజన్ 8 విన్నర్ ట్రోపిని గెలవడం కోసం ఓట్ బ్యాంక్ పెంచడం కోసం గత వారం రోజులుగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటి ఇంటికి తిరిగి పా%శీ%పిలేట్ వాల్ పోస్టర్లు బ్యానర్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నబిల్ తమ్ముడు షర్జిల్ ప్రచారంలో బిజీగా ఉండటం వల్ల వీడియో కాల్ ద్వారా నబిల్ ఫాన్స్ ను పలకరించి ఓటు వెయ్యమని అభ్యర్థిచారు. ఈ సమావేశంలో అడ్వకేట్ షేక్ లాల్ జాన్ పాషా షేక్ జానీ కళాకారులు షేక్ సమీర్ శారద విజయ తారాబి షోయబ్ అక్తర్ జునేద్ అక్తర్ షాజిద్ యాకుబ్ పాషా సమీరా తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15న చౌటుప్పలలో జరిగే సిపిఎం జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలి

### జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** 3వ మహాసభల సంధర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పలలో జరిగే జనజాతర బహిరంగసభకు అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చెయ్యాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు కోరారు. శనివారం గుండాలలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేఖరులతో మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండకట్టడంలో సిపిఐ(ఎం) అగ్రభాగాన ఉందన్నారు. పెరుగుతున్న ధరల నియంత్రణ,ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ,నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి,మహిళలకు రక్షణ కల్పించటంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించ్చారు. దేశంలోని వివిధ రాష్ట్రాల హక్కులు,స్థానిక సంస్థల ప్రయోజనాలకు భంగం కలిగించే జమిలీ ఎన్నికల చట్టాన్ని పార్లమెంటులో సిపిఎం అడ్డుకుంటుందని తెలిపారు. డిసెంబర్ 16,17 తేదీల్లో చౌటుప్పలలో జరిగే జిల్లా మూడవ మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను సమీక్షించుకొని రాబోయే కాలంలో నిర్వహించాల్సిన ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసేందుకు జిల్లా మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయని తెలిపారు.





# పేద క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: రాజ్ కుమార్ రెడ్డి

### అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సుల అందజేత

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నారాయణపేట పట్టణంలో అథ్లెటిక్ క్రీడాకారులకు రూ.35 వేల విలువగల డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా చదువులకు దూరమవుతున్న విద్యార్థులను, పేదరికంతో క్రీడారంగంలో వెనుకబడి ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. గతంలో తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది క్రీడాకారులకు, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్పోర్ట్స్ డ్రెస్సులు, ల్యాప్‌టాపులను అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించిన రాజ్ కుమార్ రెడ్డిని అథ్లెటిక్ విభాగం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ సురేష్, డైరెక్టర్ రమణ, శ్రీధర్, నరసింహులు, గణేష్, విద్యాసాగర్, భానుప్రకాష్, కోచ్ హారిక, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ రెడ్డి, రమణ, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్



**చౌటుప్పల్, డిసెంబర్14(క్రైమ్ మిర్రర్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ లో డిసెంబర్ 15 16 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. 15వ తేదీలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది 16 17 తేదీలో ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభ ప్రజా సమస్యలపై నిరుద్యోగులపై రైతు సమస్యలపై జరుగుతుంది. రానున్న రోజులలో ఒక గొప్ప కార్యచరణ తీసుకొని ప్రజలందరూ కలుపుకొని ముందుకు వెళుతుందని గ్రామాల్లో రానున్న రోజుల్లో మండలాల్లో ఎర్రమయం చేస్తామని తెలిపారు. ఈ సభకు భారీ ఎత్తున నిరుద్యోగులు, రైతులు, మహిళలు హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# పుట్టినరోజులకు పెళ్లిరోజులకు అన్నదానాలు చేయాలి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** గద్దర్ అవార్డు గ్రహీత న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ పత్తి మిల్లు దగ్గర నివాసం ఉండి పనిచేసుకుంటూ ఉంటున్న కార్మికులకు చండూరు మండలం గీతా విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నరసింహ చారి సహకారంతో వారికి శనివారం బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజు లకు తమ వంతుగా ఆకలి అని అన్నవారికి అన్నదానాలు చేయాలని శివలీల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలోజు కిరణ్,రాజు,షేక్ సలీం పాల్గొన్నారు.



# ఒకే దేశం,ఒకే ఎన్నిక,"ఒకే మోడీ" జమిలి ఎన్నికల మతలబు..!



**సంస్థాన్ నారాయణపూర్, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** దేశంలో జమిలి ఎన్నికలు అంటే కేంద్రానికి ఒకేసారి రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే పద్ధతిని జమిలి ఎన్నికలు అంటున్నారు.జమిలి ఎన్నికలు నిర్వహించడం కోసం దేశ అధ్యక్షుడైన రామనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.ఆ కమిటీ దక్షిణ ఆఫ్రికా,జపాన్, జర్మనీ, ఫిలిఫైన్స్, బెల్జియం,ఇండోనేషియా లాంటి ఆరేడు దేశాలు తిరిగి జమిలీ ఎన్నికలు పాటించే దేశాల సమాచారాన్ని మన కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.ఈ పద్ధతిని భారతీయ జనతా పార్టీ ఇండియాలో ప్రవేశ పెట్టాలనుకుంటుంది. భారతీయ జనతా పార్టీ జమిలి ఎన్నికలను సమర్థిస్తూ చెబుతున్న కారణాలలో అత్యంత ప్రధానమైన కారణాలలో ఒకటి.

1) ఎన్నికల ఖర్చు తగ్గుతుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు,కేంద్ర పాలిత ప్రాంతాలకు, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ఎన్నికల నిర్వహణ కొరకు అయ్యే ఖర్చు తగ్గుతుందని ఒక వాదన వినిపిస్తుంది.ప్రస్తుతం దేశంలో ఎన్నికల నిర్వహణ కొరకు పదివేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా వుంది. ఎన్నికల కొరకు జరుగుతున్న పది వేల కోట్ల రూపాయల ఖర్చును ఎక్కువగా ఊహించుకుంటున్నది భారతీయ జనతా పార్టీ. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల కొరకయ్యే పది వేల కోట్ల ఖర్చును చూసి కన్నీరు పెడుతున్న భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో అక్రమంగా డబ్బులు పోగు చేస్తుకున్న కార్పొరేట్లకు వేలకోట్ల రూపాయల రాయితీలను కల్పించి ప్రభుత్వానికి రావాల్సిన వేలకోట్ల రూపాయల ఆదాయాన్ని తుంగలో తొక్కింది.ఆ విషయాన్ని పక్కన పెడితే దేశంలోని సగటు రాష్ట్రాల బడ్జెట్ యాభై లక్షల కోట్లు కాగా వంద లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్.రాష్ట్రాలవి కేంద్ర బడ్జెట్ ఐదు సంవత్సరాల కాలానికి లెక్కేస్తే ఐదు వందల లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ భారతదేశ బడ్జెట్ అవుతుంది.ఐదు వందల లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కొరకు అయ్యే పదివేల కోట్లు ఎంత శాతం అవుతుందో అర్థం కాని వారు చెబుతున్న మాటే జమిలి ఎన్నికలు.

**2) ఉత్తర భారత గుజరాతీ,మార్వారీ కార్పొరేట్లను కాపాడడం కోసమే జమిలీ ఎన్నికలు...!**

స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఉత్తర భారత మర్వారీలు,గుజరాతీలు దేశంలోని అన్ని రాష్ట్రాలపై పడి అక్కడి స్థానిక వ్యాపారస్తుల వ్యాపారాలను క్షీణింపజేసి వారి యొక్క వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించుకున్నారు.ప్రస్తుతం దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉత్తర భారతీయుల గుజరాతీల మార్వారీల వ్యాపారాలు కొనసాగడానికి వారిని కాపాడడం కోసమే భారతీయ జనతా పార్టీ తీసుకొస్తున్న ఒకే దేశం, ఒకే ఎన్నిక, అనే నినాదంతో జమిలి ఎన్నికలు.

**3) జనాభా లెక్కలు చేయలేని స్థితిలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉన్నది..!**

స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పది సంవత్సరాలకు ఒక్కసారి జనాభా లెక్కలు చేసే పద్ధతి భారత ప్రభుత్వ పాటిస్తూ వస్తున్నది.గత రెండు దశాబ్దాలుగా ఆ లెక్కలు చేయడం లేదు. ఎన్నో రకాల కారణాలు చెప్పి తప్పించుకుంటూ వస్తుంది.స్వతంత్రం వచ్చిన నాటి నుండి దేశాన్ని పాలిస్తున్న ఉత్తరాభారత బ్రాహ్మనీలకు జనాభా లెక్కలు నిర్వహించడం ఒక సవాలుగా మారింది ఎందుకంటే జనాభా లెక్కలు నిర్వహిస్తే పెరిగిన జనాభాకు అనుగుణంగా రాష్ట్రాలలో కేంద్రంలో నియోజకవర్గాల సభ్యుల సంఖ్యను పెంచవలసి వస్తుంది తప్పకుండా పెంచాలి కూడా కానీ అలా పెంచితే రాజస్థాన్,బీహార్,ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో రెండు మూడు వంతుల పార్లమెంటరీ స్థానాలు పెరిగే అవకాశం ఉంటుంది.కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మొత్తం సభ్యులలో సగానికి పైగా సభ్యుల మెజారిటీ ఉంటే సరిపోతుంది.నియోజకవర్గ పునర్విభజన జరిగిన తర్వాత ఉత్తర మధ్యభారత హిందీ రాష్ట్రాల్లోనే సగానికి పైగా పార్లమెంటు సభ్యుల సంఖ్య పెరుగుతుంది అప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలలోని పార్లమెంటు సభ్యులతో ఉత్తర,మధ్య ,హిందీ రాష్ట్రాల పార్లమెంటు సభ్యులకు ఎలాంటి అవసరం ఉండదు మెజార్టీ సభ్యులు ఉత్తర మధ్య భారతీయ పార్లమెంటు సభ్యులే ఉంటారు కాబట్టి దక్షిణ భారత పార్లమెంట్ సభ్యుల ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే అది దేశ విభజనకు దారి తీస్తుంది కాబట్టి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జనాభాను లెక్కించే పరిస్థితులలో లేదూ నియోజకవర్గాలను పెంచే పరిస్థితులలో లేదూ.

**4) ఒకే భాష ఒకే సంస్కృతి..!**

సకల భాషలు సకల సంస్కృతులు ఉన్న ఇండియాలో సకల భాషలను నిర్వీర్యం చేసి ఉత్తర భారత భాష అయినటువంటి హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించాలని ప్రయత్నం చేస్తుంది.సకల సంస్కృతులకు నిలయమైన ఈ దేశంలో ఉత్తర భారత సంస్కృతి దేశంలోని అన్నింటికంటే ఉన్నతమైన సంస్కృతని ఇతర రాష్ట్రాలలో పాటించాలని ఇతర రాష్ట్రాల పై సాంస్కృతిక దాడి మొదలు పెట్టింది అందులో భాగమే జమిలి ఎన్నికలు.

5) అమెరికా లాంటి అధ్యక్ష తరహా పాలనా కోసమే...! రాష్ట్రాల సమాఖ్యనే భారతదేశం.దేశంలోని అన్ని రాష్ట్రాల అధికారాలను కేంద్రం గుంజుకొని అమెరికా దేశంలోని అధ్యక్ష తరహా పాలన అనుసరించడం కోసమే జమిలీ ఎన్నికలు. ఒకే వ్యక్తి ఈ దేశాన్ని శాసించడం కోసమే జమిలి ఎన్నికలు.భవిష్యత్తు భారతదేశం "సమైక్య భారత్" కాదు..! అమెరికా తరహా అధ్యక్ష పరిపాలన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉండబోతుంది.అందుకోసమే "జమిలి ఎన్నికల" ఆరాటం.!


**గుండమల్ల సత్యనారాయణ**

**8919998619**





## తెలంగాణ జన సమితి పార్టీ గుండాల మండలం అధ్యక్షునిగా కూనగళ్ళ మైసయ్య

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షునిగా మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన కూన గళ్ళ మైసయ్యను నియమించినట్టు పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం రామసేతుల మీదుగా నియమాక పత్రం అందుకొని పార్టీ అభివృద్ధి కోసం కూనగళ్ళ మైసయ్య రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి వారికి ప్రభుత్వం నుంచే వచ్చే వివిధ రకాల బెనిఫిట్స్ కోసం కృషి చేస్తానని వారి యొక్క సమాచారం సేకరించి వారికి అందరికీ అందుబాటులో ఉండి మండలం తరపున వారికి సహాయం అందిస్తామని అన్నారు ఈ నెల 20న చౌటుప్పల్ లో నిర్వహించే రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు హాజరుకావాలని. పిలుపునిచ్చారు

## బ్రాహ్మణ పల్లి గ్రామంలో మినీ క్రిస్మస్ వేడుకలు






**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మినీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ కోల జాన్స్ మార్క్ రూతు ఆధ్వర్యంలో ఏసుప్రభు జన్మదిన వేడుకలను శనివారము బ్రాహ్మణపల్లి చర్చిలో నిర్వహించారు ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి అందరికీ పంచారు ఈ సందర్భంగా జాన్ మార్క్ మాట్లాడుతూ మానవులందరూ ఏసుప్రభు మార్గంలో నడిచినట్లయితే వారికి పుణ్యం కలుగుతుందని కొనియాడారు ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లను చీరలను లుంగీలను పంచారు ఈ కార్యక్రమంలో ముత్యం సోమయ్య ముత్యం అంజమ్మ ముత్యం గోపాల్ సంపూర్ణ పాస్టర్ సురేష్ గ్రామ ప్రజలు ఓట్ల భిక్ష పెండం సత్యనారాయణ రాపోలు అశోక్ ఇస్తారు క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు.

## సీతారాంపురం ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన మండల విద్యాధికారి



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం సీతారాంపురం గ్రామంలోని ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన విద్యాధికారి మన్నె అగ్గి రాములు హాస్టల్లో ఉన్న వసతులను పరిశీలించారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు డైట్ మరియు కాస్మాటిక్ చార్జీల పెంపుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచారని మెనూ ప్రకారము పిల్లలకు నాణ్యమైన భోజనాలను అందించాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించాలని అన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీతారాంపురం హైస్కూల్ టీచర్ ఎండి నిజాం,గ్రామీణ డాక్టర్ నవనీత, మచ్చ కృష్ణారెడ్డి, ఆశా వర్కర్ బొడిగే కవిత,దుంప యాదగిరి,దాయ సత్తయ్య,పాలడుగు వెంకటేష్, హాస్టల్ వర్కర్ రమేష్,పోలాస్ నర్సమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైట్ ప్లాన్ ప్రకారం ఆహారాన్ని అందించాలి...!

**ఎస్సీ హాస్టళ్లలో ఒకే విధమైన డైట్ ప్లాన్ కార్యక్రమం ప్రారంభం..!**

**ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి..!**

**నోడల్ అధికారి అజయ్ కుమార్...!**




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని,ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని నోడల్ అధికారి అజయ్ కుమార్ అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో హాస్టళ్లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ కార్యక్రమాన్ని నోడల్ అధికారి అజయ్ కుమార్ నవాబుపేట్ పిఎస్ఐ మనీషా,ఎస్సి వసతి గృహ సంక్షేమ అధికారి శుక్ర వర్ధన్ రెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.స్టూడెంట్స్?కు పెట్టే మధ్యాహ్న భోజనం,డైనింగ్ హాల్,వంటగది, కూరగాయలు,బియ్యం,స్నాక్స్,సరుకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు,పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు.తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని,వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.గణితం,ఆంగ్లం సబ్జెక్టులు అంటే భయాన్ని విడనాడాలని,పాఠాలు అర్థం కాకపోతే సంకోచించకుండా ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడటం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని,గురువులకు మంచి పేరు తేవాలని తెలిపారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో,విద్యార్థులతో కలిసిభోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పీఎస్సై మనీషా,ఎస్సి వసతి గృహ సంక్షేమ అధికారి శుక్రవర్ధన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి



మునుగోడు క్రైమ్ మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరు నూతన బస్సు సర్వీసులను నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. స్వయంగా తానే ఆర్టీసీ బస్సు నడిపారు.ఆరు బస్సులను మంజూరు చేసిన రోడ్డు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కు నియోజకవర్గ ప్రజల తరపున శాసన సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు కారణమైన మహిళ అరెస్ట్

**పెళ్లి చేసుకోవాలని బెదిరిస్తూ ఒత్తిడి తేవడంతో ఆత్మహత్య**

**వెంకటాపురం సిఐ బండారి కుమార్**



**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ ఈనెల 2వ తేదీన తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొని మరణించడానికి కారణమైన బాణోత్ అనసూర్య(అనూష)(29) అనే మహిళను వెంకటాపురం సిఐ బండారి కుమార్ శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సంఘటన రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపిన విషయం తెలిసినదే, ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ప్రారంభించిన వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, దుదియతాండ గ్రామానికి చెందిన బాణోత్ అనసూర్య అనే మహిళ గత 7 నెలల క్రితం రాంగ్ నెంబర్ కాలింగ్ ద్వారా ఎస్ఐ హరీష్ ను పరిచయం చేసుకొని తరచూ ఫోన్ చేస్తూ అతనితో సన్నిహిత్యం పెంచుకోవడం జరిగిందని, హరీష్ సబ్-ఇన్స్పెక్టర్ అవడంతో అతనిని పెళ్లి చేసుకుంటే జీవితం బాగుంటుందని భావించి ఎస్ఐ హరీష్ ను ఎలాగైనా పెళ్లికి ఒప్పించాలని, హరీష్ పెళ్లి చేసుకోక పోతే మీడియాకు, పోలీస్ పైఅధికారులకు శారీరకంగా వాడుకున్నాడని చెబుతానని, బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరిస్తూ ఒత్తిడి తీసుకొచ్చి పెళ్లి చేసుకోమ్మని లేకపోతే చచ్చిపొమ్మని తన మాటలతో ప్రేరేపించడంవల్ల ఎస్ఐ హరీష్ తీవ్రమైన మనోవేదనకు లోనై వాజేడు మండలంలోని మండపాక గ్రామ శివారులో ఉన్న ఫెరియాడో రిసార్ట్ లో తన సర్వీస్ రివాల్వర్ తో గదవ కింద కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మీడియాకు తెలిపారు. ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు సంబంధించిన కేసులో బానోత్ అనసూర్య అనే మహిళ ప్రమేయం ఉందని పూర్తి ఆధారాలు ఉండడంతో ఆ మహిళను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షానే

## పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఉంటే ఏపీలో 2.45లక్షలు ఉండతానికి కారణం జగన్ కాదా అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# డిమాండ్ల సాధన కోసం రైతుల ఉద్యమబాట

### చలో ఢిల్లీ మార్చ్‌కు పిలుపు.. అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢిల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఐసీయూలో ఎల్‌కే అద్వానీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏళ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తొలుత జూన్ 26న అద్వానీ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. జులై 3న మరోసారి ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆయన్ని ఎయిమ్స్‌కి తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత ఆగస్టు 6వ తేదీన మరోసారి ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి చేరారు. ఇప్పుడు మరోసారి అస్వస్థతకు గురయ్యారు.


# మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష లేదు

### వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు : కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష ప్రదర్శించడం లేదని, వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లో ముస్లింలు బెటర్‌గా ఉన్నట్లు చెప్పారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న ముస్లింలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా మంత్రి రిజిజు తెలిపారు. దేశం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయరక్షణ కల్పిస్తోందని మంత్రి రిజిజు తెలిపారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చలేమన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయని, అందుకే ప్రధాని మోదీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్నా.. భారత్‌ను అభివృద్ధి దేశంగా ఎందుకు మార్చలేకపోయారని అడిగారు.

# అమెరికాలో ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత సంతతికి చెందిన ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య చేసుకున్నాడు. శాన్‌ఫ్రాన్సిస్‌కోలో 26 ఏళ్ల ఆ వ్యక్తి అనుమానాస్పద రీతిలో మరణించాడు. నగంరలోని బుచానన్ స్ట్రీట్ అపార్ట్‌మెంట్‌లో సుచిన్ బాలాజీ మృతదేహాన్ని గుర్తించారు. అతను సూసైడ్ చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మరణం వెనుక ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పేరుగాంచిన ఓపెన్‌ఏఐ సంస్థలో జరుగుతున్న అక్రమాలను సుచిర్ బాలాజీ వెలుగులోకి తెచ్చాడు. ఆ కంపెనీ అనుసరిస్తున్న వ్యాపార విధానంపై ఇప్పటికే పలు దావాలు దాఖలు అయ్యాయి. ఓపెన్‌ఏఐ సంస్థ అమెరికా కాపీరైట్ చట్టాలను ఉల్లంఘించినట్లు మూడు నెలల క్రితం సుచిర్ బాలాజీ ఆరోపించారు. ఆ కంపెనీ అక్రమరీతిలో చాట్‌జీపీటీ డెవలప్ చేసినట్లు అతను పేర్కొన్నాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్‌కు చెందిన చాట్‌జీపీటీ టెక్నాలజీ ద్వారా ప్రస్తుతం లక్షలాది మంది డబ్బులు ఆర్జిస్తున్నారు. ఓపెన్‌ఏఐ సంస్థ వ్యాపారవేత్తలను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను వేధిస్తున్నట్లు బాలాజీ ఆరోపించారు. సమాజానికి హాని చేసే సంస్థలో ఉండకూడదన్న ఉద్దేశంతో ఓపెన్‌ఏఐ సంస్థను బాలాజీ వదిలివెళ్లాడు.

# ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

### ఆందోళన చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆర్కేపురం, వసంత్ కుంజ్ ప్రాంతాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సహా పలు పాఠశాలలు బెదిరింపులు వచ్చాయి. శనివారం ఉదయం 6:12 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల వద్దకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణల్లో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, సూళ్లలో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులు రావడంతో ఈ వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# రైతు అనే పేరు కూడా ఉచ్చరించే అర్హత జగన్‌కు లేదు

### రైతు ఆత్మహత్యల్లో మొదటి స్థానాల్లో నిలబెట్టిన ఘనత జగన్‌ది

### మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రైతు అనే పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్‌దని విమర్శించారు. శనివారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖను చంపేసి, సూక్ష్మ సేద్యం, పోషకాలు, ఇతరత్రా రైతు ప్రోత్సాహకాలు దూరం చేశారని ఆగ్రహించారు. జగన్ వల్ల వ్యవసాయ రంగం ఎంత నష్టపోయిందో పులివెందుల రైతులే చెబుతారని అన్నారు. వ్యవసాయ శాఖపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధం, జగన్ సిద్ధమా అని సవాల్ విసిరారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి, రైతాంగానికి పెద్దపీట వేశామన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏనాడైనా వ్యవసాయ శాఖపై సమీక్ష జరిపారా అని ప్రశ్నించారు. ఏ2, ఏ2 వియ్యంకుడి సాయంతో రేషన్ బియ్యం విదేశాలకు పంపి కోట్లు దండుకోవటం ఒక్కటే జగన్ చేశారని ఆరోపించారు. దేశంలో రైతులపై తలసరి సగటు అప్పు రూ. 74500 ఉంటే.. ఏపీలో 2.45లక్షలు ఉండటానికి కారణం జగన్ కాదా అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు.. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు.

# 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం

### ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు



అమరావతి, డిసెంబర్ 14 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కూటమి తరపున సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా విడుదల చేశారని తెలిపారు. కూటమి మంచి ఆలోచనతో ముందుకు వెళ్తోందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అసత్యపు పాలన, అవినీతి గొడుగు కింద రాష్ట్రంలో పాలన కొనసాగించారని విమర్శించారు. గతంలో సీఎం చంద్రబాబు విజన్ 2020 పెట్టారని.. గతంలో తాము విమర్శించాము కానీ అది 2020 విజన్ నిజం అని తెలుసుకున్నామని చెప్పుకొచ్చారు. 2047 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. సాగునీటి నుంచి వైద్యం వరకు ఏపీ అభివృద్ధి చెందిన లక్ష్యంతో చంద్రబాబు నాయుడు విజన్ 2047 ఏర్పడిందన్నారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుడి హోదా కాపాడుకోవాలని హితవుపలికారు. ఏపీలో కావాల్సిన వనరులు ఉన్నాయన్నారు. ప్రజల అందరినీ దృష్టిలో పెట్టుకొని విజన్ 2047 తీసుకొచ్చారన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోలు ఇచ్చిందని విమర్శించారు. మాఫియా రాజ్యం పక్కకు వెళ్లి అధికార వికేంద్రీకరణ రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఏపీలో చక్కటి పాలన జరుగుతోందన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు పేర్కొన్నారు.

# రైలు మీదినుంచి వెళ్లినా బతికిపోయాడు

**రాయదుర్గం,(క్రైమ్ మిర్రర్):** రాయదుర్గం పట్టణానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి చావబోయి.. బతికిపోయాడు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలుడు మంగళవారం అర్ధరాత్రి స్థానిక రైల్వేస్టేషన్ వద్దకు వెళ్లాడు. స్టేషన్‌కు కూతవేటు దూరంలో రైలు పట్టాలపై పడుకున్నాడు. బళ్లారి వైపు నుంచి గూడ్స్ రైలు వస్తుండటంతో ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. లోకో పైలెట్ గమనించి హారన్ కొట్టినా అలాగే రైలు పట్టాల నడుమ విద్యార్థి ఉండిపోయాడు. కానీ రైలు సమీపించగానే లేచి పట్టాల మధ్యలో పడుకున్నాడు. రైలు ముందుకు సాగిపోయింది. బాలుడు చనిపోయి ఉంటాడని భావించిన లోకో పైలెట్.. రైల్వేపోలీసులకు సమాచారం ఇచ్చారు. లొకేషన్‌ను షేర్ చేశారు. దీంతో పట్టాలను తనిఖీ చేసేందుకు గార్డ్ వాహనంలో గ్యాంగ్‌మెన్ వచ్చారు. అప్పటికి ఆ విద్యార్థి పట్టాలపై పడుకుని కనిపించారు. వెంటనే పట్టుకుని ఓబుళాపురం రైల్వేస్టేషన్లో అప్పగించారు. సిబ్బంది డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కుటుంబ సభ్యులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి, విద్యార్థిని అప్పగించారు.

# రోహిత్ శర్మ నిర్ణయం సరికాదు.. కమిన్స్ సంతోషించి ఉంటాడు: ఇంగ్లండ్ మాజీ కెప్టెన్





టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిర్ణయాన్ని ఇంగ్లండ్ మాజీ సారథి, కామెంటేటర్ మైకేల్ వాన్ విమర్శించాడు. ఆస్ట్రేలియాతో మూడో టెస్టులో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని తప్పుబట్టాడు. రోహిత్ నిర్ణయం ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు సంతోషాన్ని మిగిల్చి ఉంటుందని అభిప్రాయపడ్డాడు.

**సిరీస్ 1-1తో సమంగా**

కాగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాతో.. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడుతోంది. ఈ క్రమంలో పెర్త్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో 295 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ పింక్ బాల్ టెస్టులో పది వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య బ్రిస్బేన్ వేదికగా శనివారం మూడో టెస్టు మొదలైంది. గబ్బా మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు.

**బ్యాటింగ్ చేయడం సులువవుతుందనే**

ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. వికెట్‌పై కాస్త పచ్చిక ఉన్నట్లు కనిపిస్తోంది కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. పిచ్ పరిస్థితులు తమకు అనుకూలిస్తాయని భావిస్తున్నట్లు పేర్కొన్నాడు.మ్యాచ్ సాగుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం సులువవుతుందనే ఉద్దేశంతోనే బౌలింగ్ ఎంచుకున్నట్లు రోహిత్ శర్మ తెలిపాడు. ఇక ఆసీస్ సారథి కమిన్స్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు.

**కమిన్స్‌దీ అదే మాట**

తాను కూడా టాస్ గెలిచి ఉంటే.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాడినన్నాడు. అయితే, ఈ ఇద్దరు కెప్టెన్ల వ్యాఖ్యలకు విరుద్ధంగా మైకేల్ వాన్ కామెంట్ చేయడం విశేషం.

**రోహిత్ శర్మ నిర్ణయం తప్పు**

"రోహిత్ శర్మ నిర్ణయంతో ప్యాట్ కమిన్స్ మనసులో గంతులేస్తూ ఉంటాడు. తాను టాస్ ఓడిపోయినందుకు సంతోషపడి ఉంటాడు. గత చరిత్ర ఆధారంగా అతడు బ్యాటింగే ఎంచుకుని ఉండేవాడు. ఏదేమైనా రోహిత్ తొలుత బౌలింగ్ ఎంచుకుని తప్పుచేశాడు" అని మైకేల్ వాన్ హిందుస్తాన్ టైమ్స్‌తో వ్యాఖ్యానించాడు.

**కొత్త బంతితో నో మ్యాజిక్!**

కాగా గబ్బా పిచ్‌పై కొత్త బంతితో భారత పేసర్లు పెద్దగా మ్యాజిక్ చేయలేకపోయారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ అటాక్ ఆరంభించగా.. మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లు కూడా రంగంలోకి దిగారు. బుమ్రా ఆరు ఓవర్ల బౌలింగ్‌లో 8, సిరాజ్ నాలుగు ఓవర్లలో 13, ఆకాశ్ దీప్ 3.2 ఓవర్లలో 2 పరుగులు ఇచ్చారు. ఇక ఆసీస్ ఇన్నింగ్స్ 13.2 ఓవర్ల వద్ద ఉన్న సమయంలో వర్షం ఆటంకం కలిగించింది. అప్పటికి కంగారూ జట్టు వికెట్ నష్టపోకుండా 28 రన్స్ చేసింది. అయితే, ఆ తర్వాత వర్షం తెరిపినివ్వకపోవడంతో తొలిరోజు ఆటను అంతటితో ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.



# ఎంగేజ్‌మెంట్ చేసుకున్న పీవీ సింధు.. ఫోటో వైరల్


భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్స్ పతక విజేత పీవీ సింధు ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. శనివారం పీవీ సింధు, వెంకట దత్తసాయి ఉంగరాలు మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నది."ఒకరి ప్రేమ మనకు దక్కినప్పుడు, మనం కూడా తిరిగి ప్రేమించాలి. ఎందుకంటే ప్రేమ తనంతట తానుగా ఏమీ ఇవ్వదు" అని లెబనీస్ రచయిత ఖలీల్ జిబ్రాన్ కోట్‌ను క్యాప్షన్‌గా సింధు జోడించింది. ఎంగేజ్‌మెంట్ సందర్భంగా ఇద్దరూ కేక్ కట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా డిసెంబర్ 22న ఉదయ్‌పూర్ వేదికగా సింధు-సాయి జంట వివాహ బంధంతో ఒక్కటి కానున్నారు. సింధు వివాహ వేడుకలు ఈ నెల 20 నుంచే ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇరు కుటంబాలు పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నాయి. ఈ కాబోయే జంట ఇప్పటికే క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షాల వంటి ప్రముఖలను తమ పెళ్లికి ఆహ్వానించారు.

# గుకేశ్‌కు 5 కోట్ల నజరానా

## తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటన



చెన్నై: ప్రతిష్ఠాత్మక చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో టైటిల్ విజేతగా నిలిచిన యువ ప్లేయర్ దొమ్మరాజు గుకేశ్ ప్రదర్శనకు తగిన గుర్తింపు లభిస్తున్నది. టోర్నీ సుదీర్ఘ ప్రస్థానంలో విజేతగా నిలిచిన అతి పిన్న వయసు ప్లేయర్‌గా నిలిచిన గుకేశ్ సొంత రాష్ట్రం తమిళనాడు భారీ నజరానా ప్రకటించింది. ప్రపంచ చెస్ విజేతగా నిలిచిన గుకేశ్‌కు 5 కోట్లు నగదు ప్రోత్సాహకం ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని సీఎం స్టాలిన్ అధికారిక ఎక్స్‌లో పేర్కొన్నారు. దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా రాణించిన గుకేశ్ భవిష్యత్‌లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ దక్కించుకున్న గుకేశ్ తమవాడంటే తమ వాడని అటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు వాదించుకుంటున్నాయి. ఏపీలోని చిత్తూరు జిల్లా మూలలున్నా..గుకేశ్ పుట్టి, పెరిగింది చెన్నైలో. గుకేశ్ తల్లిదండ్రులు ఇద్దరు కూడా వైద్యులు. అయితే గుకేశ్ చిరస్మరణీయ విజయం నేపథ్యంలో ఏపీ, తమిళనాడుకు చెందిన ఇద్దరు సీఎంలు తామవాడేనంటూ ఎక్స్‌లో పోటీపడి సందేశాలు రాసుకురావడం చర్చనీయాంశంగా మారింది.



# అభిమానులకు బ్యాడ్‌న్యూస్

క్రికెట్ ప్రేమికులకు చేదు వార్త!.. టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టుకు వర్షం ఆటంకం కలిగించింది. వరణుడి కారణంగా బ్రిస్బేన్‌లో తొలి రోజు ఆట అర్ధంతరంగా ముగిసిపోయింది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున రెండో రోజు ఆట మొదలుకానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5.20 నిమిషాలకు మొదలై.. కనీసం 98 ఓవర్లపాటు మ్యాచ్ సాగనుంది.

**నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే**

బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఆడేందుకు టీమిండియా అక్కడికి వెళ్లింది. ఇందులో కనీసం నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే రోహిత్ సేన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది. ఈ క్రమంలో పెర్త్ టెస్టులో విజయంతో సిరీస్ మొదలుపెట్టిన భారత్.. అడిలైడ్‌లో మాత్రం ఆసీస్ ముందు తలవంచింది. పింక్ బాల్ టెస్టులో మరోసారి కంగారూ జట్టు చేతిలో ఓడిపోయింది.

**టాస్ ఆలస్యం**

ఫలితంగా ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో శనివారం మూడో టెస్టు మొదలైంది. వర్షం కారణంగా టాస్ ఆలస్యమైంది. తర్వాత కాస్త తెరిపినివ్వడంతో ఆట మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు.

**మరోసారి వరణుడి అడ్డంకి**

ఈ క్రమంలో ప్రధాన పేసర్ జస?ప్రీత్ బుమ్రా కొత్త బంతితో బరిలోకి దిగాడు. మరో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ కూడా వరుస ఓవర్లలో బౌలింగ్ చేశారు. అయితే, ఆసీస్ ఇన్నింగ్స్‌లో 13.2 ఓవర్ల ఆట ముగిసిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. దీంతో భోజన విరామం వరకు ఆటను వాయిదా వేశారు.

కానీ.. వర్షం మాత్రం తగ్గలేదు. ఫలితంగా రెండో సెషన్ రద్దైపోయింది. అయితే, ఆ తర్వాత కూడా ఎడతెరిపిలేకుండా వాన కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పేశారు. వర్షం వల్ల మ్యాచ్ కొనసాగే పరిస్థితి లేనందువల్ల అంతటితో తొలిరోజు ఆటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.

# అన్వయ్ ద్రవిడ్ అదుర్స్

## విజయ్ మర్చంట్ టోర్నీ

మూలపాడు(ఆంధ్రప్రదేశ్) : భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ తనయుడు అన్వయ్ అదరగొడుతున్నాడు. తండ్రికి తగ్గ తనయుడని నిరూపిస్తూ విజయ్ మర్చంట్ ట్రోఫీలో జార?ండ్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో కర్నాటక తరఫున బరిలోకి దిగిన అన్వయ్(153 బంతుల్లో 100 నాటౌట్, 10ఫోర్లు, 2సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదంతొక్కాడు. అన్వయ్ విజృంభణతో కర్నాటక 123.3 ఓవర్లలో 441/4 స్కోరు చేసింది. ఈ క్రమంలో మూడో వికెట్‌కు అనిరుధ్(76)తో కలిసి అన్వయ్ 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన జార?ండ్ 128.4 ఓవర్లలో 387 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కర్నాటక మూడు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. గతేడాది కూడా కర్నాటక అండర్-14 టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అన్వయ్ అజేయ డబుల్ సెంచరీతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.